AP 4PG 17 12 2024 TUESDAY qxp_Layout 1 16-12-2024 10:17 PM Page 1

విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక
అనంతపురం 5
శ్రీ సత్యసాయి
మంగళవారం 17 - 12 - 2024

# ఘనంగా జిల్లా కలెక్టర్ పుట్టినరోజు వేడుకలు



అనంతపురం, డిసెంబర్ 16 (అనంత ప్రభ)
అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న, డిఆర్ఓ ఏ. మాలోల, జిల్లా అధికారులందరూ కలసి ఘనంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ గారి పుట్టినరోజు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, జిల్లా అధికారులు అందరూ కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ గారితో కేక్ ను కట్ చేయించారు. అనంతరం జిల్లా కలెక్టర్ గారికి జాయింట్ కలెక్టర్ కేక్ ను తినిపించారు. జిల్లా అధికారుల సంఘం తరపున డిఆర్ఓ మాలోల, డిప్యూటీ కలెక్టర్ తిప్పే నాయక్, జిల్లా సైనిక సంక్షేమ అధికారి తిమ్మప్ప, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ సంపత్ కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, జిల్లా రిజిస్ట్రార్ భార్గవ్ మరియు జిల్లా అధికారులు తరపున జాయింట్ కలెక్టర్ గారు శాలువా కప్పి మొక్కను జిల్లా కలెక్టర్ కు అందించారు.

అనంతపురం జిల్లాను అన్ని రంగాలలో అగ్రస్థానం నిలిపేందుకు కృషి చేశారని, ఇటీవల జిల్లా కలెక్టర్ గారికి రెండవ కుమారుడు జన్మించాడని, ఈరోజు జన్మదినం పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని జిల్లా అధికారులు తెలియజేశారు.



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..నేను జన్మదినోత్సవ వేడుకలు ఎప్పుడు జరుపుకొనననికానీ మీ అందరి ఆధ్వర్యంలో ఇలా జరుపుకోవడం చాలా సంతోషంగా ఉన్నదన్నారు. జిల్లా అభివృద్ధికి, సంక్షేమానికి అధికారులంతా కృషి చేయాలని, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని అధికారులు అందరూ కలిసికట్టుగా పని చేయాలని, స్వర్ణాంధ్ర విజన్ 2047 అమలుకు, పేదరిక నిర్మూలనకు, ప్రభుత్వ పథకాలను ప్రతి నిరుపేద కుటుంబానికి అందేలా చూడాలని, అనంతపురం జిల్లా ఎప్పుడు అగ్రస్థానంలో నిలవాలనేది ఆకాంక్ష అని, అధికారులందరూ చిత్తశుద్ధితో కృషి చేయాలని బర్తడే సందర్భంగా కోరారు.

ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ పిడి ఈశ్వరయ్య, ఎల్డిఎం నర్సింగరావు, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, హౌసింగ్ పిడి శైలజ, ఐసిడిఎస్ పీడీ వనజా అక్కమ్మ, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఇన్చార్జి డిడి సుభాషిని, జిల్లా సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ జెడి ప్రతాప్ సూర్యనారాయణ రెడ్డి, పశు సంవర్ధక శాఖ జెడి వెంకటస్వామి, డ్వామా పిడి సలిం భాష, హార్టికల్చర్ డిడి నరసింహారావు, ఏపీఎంఐపీ పిడి రఘునాథరెడ్డి, ఆర్టీసీ ఆర్ఎం సుమంత్, జిల్లా రిజిస్టర్ భార్గవ్, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ రామసుబ్బారెడ్డి, సర్వే ఏడి రూప్ల నాయక్, ఇంటర్మీడియట్ బోర్డ్ ఆర్ఐఓ వెంకటరమణ నాయక్, మార్కెటింగ్ ఎడి సత్యనారాయణ చౌదరి, డిసిఓ అరుణకుమారి, పిజిఆర్ఎస్ తహసిల్దార్ వాణిశ్రీ, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ ఆదేశాలతో రోడ్డు సేఫ్టీ ఉల్లంఘనలపై మరింత గట్టి చర్యలు



అనంతపురం, డిసెంబర్ 16 (అనంత ప్రభ)
గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు సూచనల మేరకు ఇకనుండీ అనంతపురం నగరంలో ట్రాఫిక్ నిబంధనలు కఠినతరంగా ఉంటాయని డీఎస్పీ వి.శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం ఆయన అనంతపురం సబ్ డివిజన్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ రి ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాల నియంత్రణే ధ్యేయంగా రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి సారించి ఉల్లంఘనలపై చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఇక నుండీ కూడా అవే నిబంధనలను మరింత కఠినతరం చేయబోతున్నామన్నారు. డ్రైవింగ్ లైసెన్స్, వాహనాల ఆర్ సి లు, త్రిబుల్ రైడింగ్, రాంగ్ పార్కింగ్, ఆటోల ఓవర్లోడింగ్, డ్రంకన్ డ్రైవ్, ఆపోజిట్ డ్రైవింగ్, నంబర్ లెస్ వాహనాలు, ర్యాష్ డ్రైవింగ్, రేసింగ్ లపై దృష్టి పెడతామన్నారు. ముఖ్యంగా మైనర్ పిల్లలకు వాహనాలు ఇచ్చి రోడ్లపైకి పంపితే ఆ తల్లిదండ్రులపై కూడా చర్యలు తీసుకుంటామన్నారు. ఉల్లంఘనదారులపై భారీగా జరిమానాలు విధిస్తామన్నారు. అంతేకాకుండా... ఉల్లంఘనలకు పాల్పడిన సదరు వాహనాలను ఆర్టీఏ విభాగం వారికి పంపుతామన్నారు. ప్రజలు పోలీసులతో సహకరించాలన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ఆర్ సి లు లేకుండా వాహనాలలో తిరగరాదన్నారు. త్రిబుల్ రైడింగ్, రాంగ్ పార్కింగ్ లకు దూరంగా ఉండాలన్నారు. ఓవర్ లోడ్ తో ఆటోలలో ప్రయాణీకులను తరలించరాదన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. నంబర్ లేని వాహనాలలో వెళ్లడం, ఆపోజిట్ రూట్ లో పోవడం, ర్యాష్ డ్రైవింగ్ , రేసింగ్ లు నిషేధమన్నారు.
ఈ కార్యక్రమంలో జేసీ శివనారాయణ శర్మ , ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్

## గ్రామ పంచాయతీల సుస్థిర అభివృద్ధి పై ప్రత్యక్ష సమీక్ష సమావేశం నిర్వహించిన ఎంపీడీవో

- అభివృద్ధి చూసి ఆనందించండి, దుష్ప్రచారాలు మానుకోండి
- గత ప్రభుత్వ హయాంలో చేసిన పనులకు బిల్లులు చెల్లిస్తున్నాం
- బిల్లులు చెల్లించకుండా ఎక్కడ అడ్డుకున్న దాఖలాలు లేవు



ఆత్మకూరు, డిసెంబర్ 16 (అనంత ప్రభ)
ఆత్మకూరు మండల కేంద్రంలోని తెదేపా పార్టీ కార్యాలయంలో మండల కన్వీనర్ శ్రీనివాసులు తెదేపా హిందూపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్ చౌదరి, వెంకటేష్ నాయక్, వెంకటనారాయణ తెదేపా నాయకులు పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో పంచాయితీలకు బిల్లులు చెల్లించకుండా గ్రామాలు పూర్తిగా అభివృద్ధికి దూరంగా ఉండిపోయాయి. అయితే తెదేపా అధికారంలోకి వచ్చిన వెంటనే పంచాయతీలకు ప్రత్యేకంగా బిల్లులు చెల్లించి వాటి అభివృద్ధికి కృషి చేస్తుంది. తెదేపా అధికారంలోకి వచ్చిన వెంటనే నియోజకవర్గ వ్యాప్తంగా దాదాపు 50 కోట్లతో పనులు ప్రారంభించడం జరిగింది. అయితే తెదేపా చేసున్న గ్రామపంచాయతీల అభివృద్ధిపై దుష్ప్రచారాన్ని మానుకోవాలని. గ్రామపంచాయతీలో నిర్మిస్తున్న సిసి రోడ్లు గాని లేదా గోకులం షెడ్లను గాని క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి చూస్తే అర్థమవుతుంది. మండల కన్వీనర్ గంతి శ్రీనివాసులు అన్నారు. గత ప్రభుత్వ హయాంలో చేసిన పనులకు సైతం ఎవరి సిఫార్సులు లేకుండా పంచాయతీ అధికారుల సమక్షంలోని బిల్లులు చేపట్టడం జరుగుతోంది. అయినప్పటికీ కూటమి ప్రభుత్వం గ్రామపంచాయతీలు అభివృద్ధి లక్ష్యంగా ముందుకు దూసుకు వెళుతుందని అభివృద్ధిని ఎవరు ఆపలేరని ఆయన అన్నారు. గత ప్రభుత్వ హయాంలో తెదేపా నాయకులు చేసిన బిల్లులకు ఏకంగా నాయకుల ఇంటి వద్దకు అధికారులు గుత్తేదారులను తీసుకువెళ్లి కమీషన్లు తీసుకొని మరీ బిల్లులు అందించింది. నేడు ఎవ్వరికీ ఎలాంటి కమీషన్లు ముట్ట చెప్పకుండా బిల్లులు నేరుగా పంచాయతీ అధికారులు మరియు సర్పంచులు చేసుకున్నప్పటికీ ఎక్కడా ఎవ్వరు ప్రశ్నించడం లేదు. కానీ నిందలు వేయడం మానుకోవాలి. ఒక్క ఆత్మకూరు పంచాయతీలోని తెదేపా అధికారంలోకి వచ్చిన తరువాత 16 లక్షల రూపాయలు పంచాయితీ నిధులు విడుదల చేయడమైనది. వీటితోపాటు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లోనూ నిధులు విడుదల చేశారు. తెదేపా నాయకులు మరియు ప్రభుత్వంపై నిందలు వేయడం మాని గ్రామాల అభివృద్ధికి పాటుపడాల్సిందిగా కోరుతున్నాం. గత ప్రభుత్వ హయాంలో పనులు చేయకపోయినా బిల్లులు పెట్టిన వాటిని మాత్రమే అధికారులు గుర్తించి నిలుపుదల చేయడమైనది. కానీ అన్ని బిల్లులు బాస్ ని అడిగి చేయించుకోవాలంటూ దుష్ప్రచారం చేయడం మానుకోవాలంటూ తెదేపా నాయకులు హితవు పలికారు. ఈ సమావేశంలో మండల కన్వీనర్ గంతి శ్రీనివాసులు, తెదేపా హిందూపూర్ పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్ చౌదరి తదితర తెదేపా పార్టీ నాయకులు పాల్గొన్నారు

## సైనిక సంక్షేమ సాయుధ దళాల పతాక నిధికి లక్ష రూపాయలు విరాళం



అనంతపురం, డిసెంబర్ 16 (అనంత ప్రభ)
సోమవారం కలెక్టరేట్ రెవిన్యూ భవన్ లో పిజిఆర్ఎస్ మీకోసంలో.. 1971 ఇండో-పాక్ యుద్ధ విజయ్ దివస్ సందర్భంగా ..సైనిక సంక్షేమ సాయుధ దళాల పతాక నిధికి లక్ష రూపాయల విరాళాన్ని అందించిన రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు, ఉద్యోగుల సంఘం జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్ చేతుల మీదుగా విరాళపు డీడీ ని జిల్లా సైనిక సంక్షేమ అధికారి తిమ్మప్ప కు అందించిన డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ భార్గవ్
సాయుధ దళాల పథక నిధికి ఒక్కొక్కరు ఐదు వేల రూపాయల చొప్పున వ్యక్తిగత విరాళాన్ని అందించిన జిల్లా సైనిక సంక్షేమ అధికారి తిమ్మప్ప , డిసిఓ అరుణ, ఉరవకొండ సిడిపిఓ శ్రీదేవి
సాయుధ దళాల పతాక నిధికి విరివిగా విరాళాలు ఇవ్వండి.. దాతలు వారి విరాళాన్ని బ్యాంక్ చెక్కులు, డీడీల రూపంలో జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్, అనంతపురము వారి పేరు మీద తీసి, అందించి.. 80(జి) క్రింద ఆదాయపు పన్ను మినహాయింపు పొందండి : జిల్లా కలెక్టర్ డా . వినోద్ కుమార్
ఈ కార్యక్రమంలో జేసీ శివనారాయణ శర్మ , ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ బి. వినూత్న , డి ఆర్ ఓ మాలోల , జిల్లా సైనిక సంక్షేమ అధికారి తిమ్మప్ప, జిల్లా రిజిస్ట్రార్ భార్గవ్, విద్యుత్ శాఖ ఎస్ ఈ సంపత్ కుమార్, జెడిఏ ఉమామహేశ్వరమ్మ, జిల్లా అధికారులు పాల్గొన్నారు

## స్కూల్ చైర్మన్ల ను ,ఆయకట్టు చైర్మన్ అభినందించిన పయ్యావుల శ్రీనివాసులు



కూడేరు, డిసెంబర్ 16 (అనంత ప్రభ)
కూడేరు మండలంలోనే నూతనంగా స్కూల్ చైర్మన్ ఆయకట్టు చైర్మన్లు ఎంపికైన సందర్భంగా టిడిపి నాయకులు పయ్యావుల శ్రీనివాసులు కలవడం జరిగింది అరవకూరు గ్రామంలో నూతనంగా ఎన్నుకున్నాటువంటి. పిల్డ్ అసిస్టెంట్ కురుబ వెంకటేష్. డీలర్ కనగనపల్లి విజయ్ కుమార్.స్కూల్ కమిటీ చైర్మన్ పెద్దన్న. చెరువు ఆయకట్టు చైర్మన్ కె.ఈశ్వరయ్య.సభ్యులు.కురుగుంట నాగశేకర్. కురుబ. యల్లప్ప.లు ను ఎన్నుకున్నారు..ఈ కార్యక్రమంలో టీడీపీ గ్రామ అధ్యక్షులు బంది శ్రీరాములు.మండల నాయకులు,పి.నరేష్,కురుగుంట మలోబలు, అరవకూరు టీడీపీ నాయకులు అంజి కావుల.నారాయణ,కురుబ శ్రీనివాసులు, బంది సంగప్ప,నరసింహులు,ఎన్.అశోక్, బట్టి.పెద్ద సంగప్ప,పూజారి.నాగరాజు, సుబ్బారాయుడు.అరవకూరు బాష్. కురుబ.సూరి బట్టి.చిన్న.సంగప్ప.కురుబ.ఈశ్వరయ్య.బాలు. రాము.నరేష్.కురుబ.ఆంజనేయులు.లక్ష్మీయ్య. ఎరుకుల అంజి.తదితరులు పాల్గొని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.

## ఆర్థికంగా చితికిపోయిన చేనేత మహిళలకు ఉపాధి కల్పించండి

### పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కు పరిటాల శ్రీరామ్ విజ్ఞప్తి



ధర్మవరం, డిసెంబర్ 16 (అనంత ప్రభ)
ధర్మవరంలో మహిళా ఇండస్ట్రియల్ పార్క్ మరియు స్టిచ్చింగ్ యూనిట్ పరిశ్రమ ఏర్పాటు చేసి.. ఆర్థికంగా చితికిపోయిన చేనేత కుటుంబాల మహిళలకు ఉపాధి కల్పించాలని ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గారికి, బీసీ సంక్షేమ శాఖా మంత్రి సవితమ్మ గారితో కలసి విజ్ఞప్తి చేశారు. జిల్లా పర్యటనలో భాగంగా పెనుకొండకు వచ్చిన మంత్రి శ్రీనివాస్ ను పరిటాల శ్రీరామ్ కలిసి ధర్మవరం ప్రాంతంలో చేనేతలు పడుతున్న ఇబ్బందులు వివరించారు. అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ధర్మవరం చేనేత రంగం గత కొన్ని సంవత్సరాలుగా గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటోందన్నారు. ముడిసరుకు ధరలు పెరిగి.. గిట్టుబాటు ధరలు తగ్గిపోయి చేనేత రంగం కుదేలైందన్నారు. ఒక్క ధర్మవరం పట్టణంలోనే 50వేల కుటుంబాలు ఆర్థికంగా దెబ్బతిన్నాయన్నారు. చేనేత వృత్తిలో కీలకంగా ఉన్న మహిళలకు ప్రస్తుతం ఉపాధి లేకుండాపోయిందన్నారు. వారు ఆర్థిక సాయం అడగకుండా తమకు ఉపాధి చూపించాలని కోరుతున్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. సుమారు 20వేల మందికి పైగా మహిళలకు ఉపాధి కల్పించాలన్నారు. అందుకే వీరందరికీ ఉపయోగపడేలా మహిళా ఇండస్ట్రియల్ పార్క్ మరియు స్టిచ్చింగ్ యూనిట్ పరిశ్రమ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అన్ని అంశాలు విన్న తర్వాత కచ్చితంగా ఈ ప్రాంత మహిళలకు ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి శ్రీనివాస్ హామీ ఇచ్చారు. చేనేతలను కూడా ఆదుకునే దిశగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందన్నారు. సాధ్యాసాధ్యాలు పరిశీలించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో చర్చిస్తానని కొండపల్లి శ్రీనివాస్ పరిటాల శ్రీరామ్ తో అన్నారు...

## పూర్తయిన కాలువ మరమ్మతుల పనులను పరిశీలించిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



శింగనమల, డిసెంబర్ 16 (అనంత ప్రభ)
శింగనమల నియోజకవర్గం,పుట్లూరు మండలం, లిచింతకుంట గ్రామ సమీపంలో 14.7 కెఎం వద్ద అనుకున్న సమయానికి పూర్తయిన హెచ్.ఎల్.సి. కాలువ మరమ్మతు పనులను అధికారులు, స్థానిక రైతులతో కలసి పరిశీలించిన నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ అనంతరం యస్. కొండాపురం వద్దనున్న కాలువ గేటు ను ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పరిశీలించారు.ఈ గేటు ద్వారా ఎంత మోతాదు నీటి శాతాన్ని పుట్లూరు చెరువుకు విడుదల చేయాలని అంశం మీద అధికారులతో చర్చించారు.ఆ తర్వాత ముచ్చుకోట 97, 98 %ఖవీ% హెచ్.ఎల్.సి.కాలువ వద్ద సుబ్బరాయుడు సాగర్ కు నీటి డివైడింగ్ ను పరిశీలించారు.సుబ్బరాయ సాగర్ నిండిన తర్వాత ముచ్చుకోట రిజర్వాయర్ కు నీరు చేరేందుకు డివైడింగ్ ఉపయోగపడుతుంది అధికారులు తెలిపారు. ఇంకా ఎక్కడైనా మరమ్మతులు ఉంటే వెంటనే చేపట్టి నీటి ప్రవాహానికి ఎక్కడ ఇబ్బంది జరగకుండా చూడాలని అధికారులను కోరారు.కాలువ సమీపంలో మరెక్కడ గండి పడకుండా గ్రామస్తులు అధికారులకు సహాయపడాలని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ సూచించారు.

# సీపిఐ సీనియర్ నాయకులు నీలూరు లక్ష్మయ్యను సన్మానించిన కాలనీ వాసులు



యాడికి, డిసెంబర్ 16 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని వెంగమనాయడు కాలనీలో శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఈనెల 15వ తేదీ ఘనంగా నిర్వహించారు, ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు సోమవారం సీపిఐ సీనియర్ నాయకుడు నీలూరు లక్ష్మయ్య స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం ఆలయానికి సీపీఐ పార్టీ తరుపున స్థలం కేటాయించినందుకు నీలూరు లక్ష్మయ్యను కాలనీ వాసులు శాలువ కప్పి ఘనంగా సన్మానించినారు. ఈ కార్యక్రమంలో యాడికి సిపిఐ పట్టణ కార్యదర్శి నిట్టూరు చిన్నకుళ్ళాయిరెడ్డి, యల్లపు వెంకటస్వామి, పామిశెట్టి రాజు, ఆలయ అర్చకుడు మహేష్ ఆచారి, ఉక్కిసల లక్ష్మినారాయణ, బసిరెడ్డి సూర్య నారాయణరెడ్డి, గాలి లింగేశ్వరెడ్డి మరియు ఆలయకమిటి సభ్యులు పాల్గొన్నారు.

# అగాపే వృద్ధాశ్రమంలో అన్నదానం



యాడికి, డిసెంబర్ 16 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రములోని రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే వృద్ధాశ్రమంలో సిద్ధవటం లక్ష్మీదేవి పార్థసారథిరెడ్డి దంపతుల కుమారుడు పునీత్ రెడ్డి 11వ పుట్టినరోజు శుభ సందర్భంగా ఆశ్రమంలోని అందరికీ భోజనాలు ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా ఆశ్రమ ఫౌండర్ బత్తుల ప్రసాద్, ఆశ్రమంలోని వారంతా జన్మదినం జరుపుకుంటున్న పునీత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసి, వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామచంద్రారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, రంగస్వామి, ఆదిలక్ష్మి, భాగ్యలక్ష్మి, హేమలత, శివారెడ్డి, అల్లా బకాష్, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు

# 2030 సుస్థిర అభివృద్ధిపై శిక్షణ తరగతులు.




ఉరవకొండ, డిసెంబర్ 16 (అనంత ప్రభ)

వజ్రకరూరు మండల కేంద్రంలోని స్థానిక స్త్రీ శక్తి భవనం నందు సోమవారం సుస్థిర అభివృద్ధిపై అవగాహన శిక్షణ కార్యక్రమం ఈ ఓ ఆర్ డి దామోదర్ రెడ్డి, ఏఓ శ్రీనివాసులు, ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మావతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎం పి హెచ్ ఈ ఓ గురుప్రసాద్ మాట్లాడుతూ.... ఆరోగ్యం అనేది కేవలం వ్యాధి లేదా బలహీనత లేకపోవడం మాత్రమే కాదు సంపూర్ణ శారీరక మానసిక మరియు సామాజిక స్వస్థత కలిగియుండే స్థితి. ఆరోగ్యవంతమైన గ్రామానికి దోహదపడే అంశాలు గురించి క్లుప్తంగా వివరించారు. సుపరిపాలనకు రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఎన్టీఆర్ వైద్య సేవ,జననీ సురక్ష యోజన,ప్రధానమంత్రి మాతృ వందన యోజన,ప్రధానమంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్, జననీ శిశు సురక్ష కార్యక్రమం తదితర అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం , ఏపీఓ, వీఆర్వోలు,ఏఎన్ఎంలు, మహిళా పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.

# అల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ (ఐసా) ఉరవకొండ మండల నూతన కమిటీ ఎంపిక



ఉరవకొండ, డిసెంబర్ 16 (అనంత ప్రభ)

ఆల్ ఇండియా స్టూడెంట్ అసోసియేషన్ ఉరవకొండ మండల శాఖ ఎంపిక జరిగింది. ఉరవకొండ మండల అధ్యక్షకార్యదర్శులుగా జయ్ ఎర్రిస్వామి, చరణ్ ను ఏకగ్రీవంగా ఎన్ను కొన్నారు. ఉరవకొండ పట్టణం లో అల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ (ఐసా) నాయకుల సమావేశం సోమవారం జరిగింది. ఉరవకొండ నియోజకవర్గం కన్వీనర్ భీమేష్ మాట్లాడుతూ. ఉరవకొండమండల అధ్యక్షకార్యదర్శులు గా జయ్ ఎర్రిస్వామి, చరణ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నట్లు ఆయన తెలిపారు.

ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు తమ ఎన్నికకు సహకరించిన నియోజకవర్గ కన్వీనర్ భీమేష్, రాష్ట్ర అధ్యక్షులు వేమనకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ... విద్యార్థి సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తామన్నారు.




# అంతర్రాష్ట్ర బైకుల దొంగ అరెస్టు... 4 ద్విచక్ర వాహనాలు స్వాధీనం



అనంతపురం, డిసెంబర్ 16 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా యస్. పి. పి.జగదీష్ఆదేశాల మేరకు , అనంతపురం అర్బన్ సబ్ డివిజన్ శ్రీ వి. శ్రీనివాస రావు ఆధ్వర్యంలో , అనంతపురం 2 టౌన్ ఇన్స్పెక్టర్ యం. శ్రీకాంత్, యస్ ఐ లు ఋషేంద్ర బాబు , గౌస్ పీర్ మరియు సిబ్బంది అనంతపురం టౌన్ విద్యుత్ నగర్ సర్కిల్ దగ్గర వెహికల్ చెకింగ్ చేస్తుండగా ఈ రోజు మధ్యాహ్నం సుమారు 12.30 సమయం లో వనరస జితేంద్ర ఏ మరాఠీ జితేంద్ర ఏ సిద్దు తండ్రి అంజనప్ప ,చిత్రదుర్గం ,చెలికేర జిల్లా, కర్ణాటక రాష్ట్రం ,ప్రస్తుతం కె వి ఎస్ నగర్ బుక్కరాయసముద్రం మండలం అనంతపురం జిల్లా కు చెందిన వ్యక్తి పోలీసులను చూసి బైక్ లో నిలబెట్టకుండా పోతుండగా అతని పట్టుకొని విచారించగా అతను

1) అనంతపురం టౌన్ ఎస్ వి థియేటర్ దగ్గర వేణుగోపాల్ నగర్ లో హోండా షైన్ మోటార్ బైక్ ని

2) అనంతపురం టౌన్ ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో స్ప్లెండర్ ప్లస్ మోటార్ సైకిల్ ను

3) ప్రభుత్వ ఆసుపత్రి అనంతపురం ఆవరణంలో హోండా యాక్టివా స్కూటీని

4) ప్రకాష్ రోడ్డు పోలీస్ క్వార్టర్స్ లో హోండా యాక్టివా స్కూటీని

పై 4 బైక్ లను దొంగలించినట్టుగా ఒప్పుకొని సదరు నాలుగు బండ్లను ప్రసన్నాయపల్లి రైల్వే స్టేషన్ సమీపంలోని కంపచెట్ల లో దాచి పెట్టగా, అంతట సదరు నాలుగు బైకులను స్వాధీనపరచుకొని సదరు జితేంద్రను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించడం అయినది, సదరు 4 బైకుల విలువ సుమారు %=o% 3,50,000 రూపాయలు .జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఈ పోలీసు బృందాన్ని అభినందించారు.

# గ్రామ పంచాయతీల సుస్థిర అభివృద్ధి పై ప్రత్యక్ష సమీక్ష సమావేశం నిర్వహించిన ఎంపీడీవో






ఆత్మకూరు, డిసెంబర్ 16 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండలం స్థానిక మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు ప్రభుత్వ ఆదేశాల మేరకు 2024-25 సంవత్సరానికి సంబంధించి సుస్థిర అభివృద్ధి కార్యక్రమం పై రెండవ రోజులు మండల స్థాయి గ్రామస్థాయి అధికారులతో ప్రత్యక్ష సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో లక్ష్మీ నరసింహ స్వామి మాట్లాడుతూ గ్రామ పంచాయతీల సుస్థిర అభివృద్ధి ప్రణాళిక ను తయారు చేయడానికి మండల స్థాయి అధికారులకు ,స్థానిక పంచాయతీ సర్పంచులకు,సెక్రటరీలు, మరియు ఆర్డబ్ల్యూఎస్ ఎస్, మరియు గ్రామ సచివాలయ అధికారులతో మండల, గ్రామీణ స్థాయి శాఖ అధికారులతో అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామపంచాయతీలలో ప్రజల యొక్క జీవన ప్రమాణాలు గాని ఆర్థిక పరిస్థితులు కానీ ప్రజల యొక్క మౌలిక వసతులు ఎలా ఉన్నాయి. ప్రతి ఒక్కటి కూడా పరిగణమ-ంలోకి తీసుకొని ఆ యొక్క గ్రామపంచాయతీలు అభివృద్ధి చెందిందా లేదా అన్నటువంటిది నిర్ణయించడం జరుగుతుంది. అందులో భాగంగానే ఒక గ్రామ పంచాయతీలో ఒక్కొక్క రకంగా మౌలిక వసతులు కల్పన పనితీరు అనేది అనేక విధాలుగా లేకుండా ఒకే విధానంతో సమూహంగా సుస్థిర అభివృద్ధికి ప్రతి ఒక్క శాఖ అధికారులు పంచాయతీలు అభివృద్దే లక్ష్యంగా గ్రామ పంచాయతీల యొక్క రూప రేకులను మార్చేలాగా అందరూ సహకరించి పని చేయాల్సి ఉంటుంది. అప్పుడే గ్రామా పంచాయతీలలో ప్రజల యొక్క పేదరిక నిర్మూలన నివారించడం సాధ్యపడుతుంది. అలాగే గ్రామ-స్థాయిలోనే పేద ప్రజల యొక్క ఆదాయ వనరులను ఎలా పెంచాలి. పేదరిక నిర్మూలనతో పేద ప్రజల యొక్క జీవన ప్రమాణాలు ఎలా మెరుగుపరచాలి. అదేవిధంగా ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ద్వారా గ్రామపంచాయతీలో మౌలిక వసతులపై తాగునీరు విద్యుత్ రోడ్లు తదితర సుస్థిర అభివృద్ధి ప్రణాళికలను ఎలా తయారు చేసుకోవాలి భవిష్యత్తులో త్రాగునీటి ఎద్దడిని ఎలా నివారించాలి. జనాభా ప్రాతిపదికన త్రాగునీటికి సంబంధించి భవిష్యత్ కార్యచరణను ఎలా రూపొందించుకోవాలి. అలాగే గ్రామపంచాయతీల ప్రజల యొక్క ఆరోగ్య పరిస్థితులపై సీజనల్ లో ప్రజలే వ్యాధుల పట్ల ఎలా నివారణ చర్యలను పట్టాలి. గ్రామీణ ప్రాంతాల ఆరోగ్య సమస్యల పట్ల భవిష్యత్ కార్యాచరణ ఎలా రూపొందించుకోవాలి. తదితర గ్రామీణ అభివృద్ధి అంశాలపై గ్రామపంచాయతీ సెక్రటరీ తో అలాగే ఆర్డబ్ల్యూఎస్ అధికారులు మరియు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో రెండవ రోజు ప్రత్యక్ష సమీక్ష మరియు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# ఘనంగా శ్రీ రామ పట్టు వస్త్రాలయం వార్షికోత్సవం




యాడికి, డిసెంబర్ 16 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని శ్రీరామ పట్టు వస్త్రాలయం మొదటి వార్షికోత్సవ వేడుకను సోమవారం ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవ వేడుకలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మగువల ఆసక్తికి అనుగుణంగా శ్రీరామ పట్టు వస్త్రాలయంలో పట్టు చీరలు ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. శ్రీరామ పట్టు వస్త్రాలయం ప్రారంభించిన ఏడాది కాలంలోనే నాణ్యతతో కూడిన పట్టు చీరలను సరసమైన ధరలకు అందిస్తోందని పేరుగాంచడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. వార్షికోత్సవ వేడుకలో శ్రీరామ పట్టు వస్త్రాలయం నిర్వాహకులు కుమ్మెత రామిరెడ్డి, కుండా లక్ష్మీనారాయణ, శివ ప్రసాద్ లతో పాటు విశాలాక్షి సేవా సంస్థ అధ్యక్షుడు గుండా నారాయణస్వామి, చింతా ఓబుల కొండయ్య, లింగం చంద్రశేఖర్, పామిశెట్టి బాలయ్య, దాసరి కృష్ణ, చారుగుండ్ల చెన్నప్ప, కాల్వ శ్రీనివాసులు, మిద్దె రంగనాయకులు, పామిశెట్టి రామాంజనేయులు, జుజారే రాజు, మురళి, ఆంజనేయులు, వసంతం రామాంజనేయులు, ప్రసాద్, ఈశ్వర్, రంగారెడ్డి, తదితర ప్రముఖులతో పాటు మండల పత్రికా విలేకరులు సంజీవ నాయుడు, శ్రీనివాసులు గౌడ్, చింతా రంగస్వామి, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలి



ఉరవకొండ, డిసెంబర్ 16 (అనంత ప్రభ)

రైతులకు తక్షణమే ఇన్పుట్ సబ్సిడీ, వాతావరణ భీమా చెల్లించాలని కోరుతూ వైయస్సార్సీపి ఐటీ జిల్లా అధ్యక్షుడు వై రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులు వ్యవసాయ శాఖ ఏడిఈ కి సోమవారం వినతి పత్రం అందజేశారు . ఈ సందర్భంగా వైఎ-స్సార్సీపీ ఐటీ జిల్లా అధ్యక్షుడు వై.రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా అనంతపురం జిల్లా కరువుకాటకాలకు నిలయంగా మారిందని ఆరోపించారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని అన్ని ప్రభుత్వాలు ఎక్కువగా కరువుమండలాలుగా ప్రకటించేవారన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఈ సంవత్సరం కేవలం 6 మండలాలను, ఉమ్మడి జిల్లాకు కరువుమండలాలుగా ప్రకటించారు. ఇది రైతులకు తీవ్ర నష్టం చేకూరుస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. కావున వెంటనే ప్రతి ఎకరాకు యాభైవేల రూపా-యలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం ఇస్తామన్న 20వేల రూపాయల డబ్బులు ఇచ్చి రైతులను ఆదుకోవాలన్నారు. ఇప్పటికే దేశంలోనే ఆత్యల్పవర్షపాతం లో అనంతపురం జిల్లా రెండవ స్థానంలో కొనసాగుతుంది. కనుక కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడి అనంతపురం జిల్లాల లోని అన్ని ఎకరాలకు నష్టపరిహారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎ-స్సార్సీపీ ఐటీ విభాగం నాయకులు జ్ఞానేశ్వర్ రెడ్డి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కాసిరావు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు స్థలం కేటాయించండి



ఉరవకొండ, డిసెంబర్ 16 (అనంత ప్రభ)

బొమ్మనహాల్ మండల పరిధిలోని స్థానిక వెలుగు కార్యాలయంలో అంబేద్కర్ నూతన కమిటి ఏర్పాటు చేసుకున్నారు, అదేవిధంగా,నూతన కమిటీ సభ్యులు అందరూ కలసి ఏకగ్రీవంగా మండల అధ్యక్షునిగా పులికేరి నాగార్జున ఎన్నుకొన్నారు, తహశీల్దార్ సి.మునివెలు,కు, భారత రాజ్యాంగం నిర్మాత డా.బి. అంబేద్కర్ విగ్రహనికి స్థలం చూపించ వలసిందిగా వినతి పత్రం అందజేశారు,

ఈ సమావేశంలో నాగార్జున మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహా ఏర్పాటుకు మండలంలోని అన్ని వర్గాల ప్రజలు,యువకులు ముందుకు రావాలని,అంబేద్కర్ దళితులకు మాత్రమే నాయకుడు కాదు,అన్ని వర్గాలకునాయకుడన్నారు. అంబేద్కర్ విగ్రహం,కమిటీ అధ్యక్షులుగా ఉలికేరి నాగార్జున,గౌరవ అధ్యక్షులు ప్రకాష్,గౌరవ ఉపాధ్యక్షలు,సాకే.రమేష్,ప్రధాన కార్యదర్శి,కే.సి.పవన్ కుమార్ ఉపాధ్యక్షులు వై.వన్నూరు-స్వామి, కోశాధికారి జి.రాజశేఖర్,ప్రచార కమిటీ సభ్యులు,సురేష్,ఉమేష్, సభ్యులు అనిల్ కుమార్, హనుమంతు,ఎలాంజీ తిప్పేస్వామి ఓబులేసు,కేంచన్న,ముక్కన్న, వన్నూరుస్వామి,నాగార్జున,శివ, ఈశ్వర్,తదితరులు పాల్గొన్నారు,

# అనంతలో సభ్యత్వాల నమోదు కోసం 50వేల రూపాయలు విరాళం



అనంతపురం, డిసెంబర్ 16 (అనంత ప్రభ)

తెలుగుదేశం ఆధ్వర్యంలో సభ్యత్వాల నమోదు కోసం 50వేల రూ-పాయలు ఇచ్చిన 49వ డివిజన్ నాయకులు రామసుబ్బయ్య, సంజీవరాయుడు,అర్బన్ టిడిపి కార్యాలయంలో టిడిపి రాష్ట్ర నాయకుడు గంగారామ్ కు 49వ డివిజన్ నాయకులతో కలిసి అందజేత.రామసుబ్బయ, సంజీవరాయుడులను అభినందించిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సభ్యత నమోదును వేగంతం చేయాలని నాయకులకు పిలుపునిచ్చిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

# పి.నారాయణపురం లో చురుకుగా సాగుతున్న సిమెంట్ రోడ్ నిర్మాణ పనులు



కూడేరు, డిసెంబర్ 16 (అనంత ప్రభ)

కూడేరు మండలం స్థానిక మండల పరిధిలోని పి. నారాయణపురం గ్రామంలో రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశాలతో తెదేపా రాష్ట్ర సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు ప్రత్యేక చొరవతో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీధర్ చౌదరి అభ్యర్థన మేరకు దాదాపు 40 లక్షల రూపాయల ప్రభుత్వం నిధులతో సిమెంట్ రోడ్ నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. సోమవారం రోజున జరుగుతున్న సిమెంట్ రోడ్ నిర్మాణ పనులను కాంట్రాక్టర్ బాలకృష్ణ , తెదేపా నాయకుల లక్ష్మన్న సిమెంట్ రోడ్ పనుల నాణ్యతను పర్యవేక్షించారు. అదేవిధంగా ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న స్థానిక గ్రామ ప్రజల యొక్క కోరిక మేరకు సిమెంట్ రోడ్ నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నందున స్థానిక ప్రజలు రాష్ట్ర ఆర్థిక మంత్రికి, అలాగే తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# ప్రమాదానికి గురై చికిత్స పొందుతున్న దళిత సంగప్పను పరామర్శించిన విహెచ్పీఎస్ అధికార ప్రతినిధి పెద్దన్న



కూడేరు, డిసెంబర్ 16 (అనంత ప్రభ)

కూడేరు మండలం కదదరకుంట గ్రామానికి చెందిన దళిత కుటుంబానికి చెందిన సంగప్ప గత వారం రోజుల క్రితం కూడేరు మండల కేంద్రంలో నుండి తన స్వగ్రామమైన కదదరకుంట గ్రామానికి రహదారి పక్కన నడుచుకుంటు బయలుదేరి వెళుతున్న సమయంలో వెనక నుండి ఆటో ఢీ కొనడంతో కాలు ప్యాక్చర్ కాగా తలకు బలమైన గాయాలు కావడంతో అనంతపురం జిల్లా కేంద్రంలోని గవర్నమెంట్ హాస్పిటల్ యందు చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకొని సోమవారం దళిత సంగప్ప ను కలిసి పరామర్శించడం జరిగింది, వీహెచ్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న ఎంఆర్పిఎస్ మహిళా అధ్యక్షురాలు స్వతంత్ర కుమారి,ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేకులకుంట రామాంజనేయులు, ఎం ఎస్ పి జిల్లా నాయకులు నిషార్ అహ్మద్ తదితరులు పరామర్శించి ప్రమాదానికి గురై చికిత్స పొందుతున్న దళిత సంగప్ప ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు, తొందర్లోనే ఆరోగ్యం కుదురు పడుతుందని ధైర్యంగా ఉండాలని ఆయనకు మనోధైర్యాన్ని తెలియజేశారు.

# సుస్థిరాభివృద్ధి లక్ష్యాలపై శిక్షణా కార్యక్రమం



కూడేరు, డిసెంబర్ 16 (అనంత ప్రభ)

కూడేరు మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీడీవో కుల్లాయి స్వామి అధ్యక్షతన సర్పంచులకు, సచివాలయ సిబ్బందికి, లోకలైజేషన్ సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ అభివృద్ధి, తీవ్ర పేదరికం మరియు ఆకలిని నిర్మూలించడం,సార్వత్రిక ప్రాథమిక విద్యను సాధించడం లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడం, మరియు మహిళలకు సాధికారత కల్పించడం,పిల్లల మరణాలను, తగ్గించడం,తల్లి ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, హెచ్ఐవి,మలేరియా ఇతర వ్యాధులను ఎదుర్కొనడం అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కుల్లాయి స్వామి,ఏ ఈ ఆర్డబ్ల్యూఎస్ నాగదివ్య,ఈ వో ఆర్ డి రాధాకృష్ణ, హౌసింగ్ ఏఈ హనుమంతప్ప, మెడికల్ సూపర్వైజర్ రవీంద్ర, పాల్గొన్నారు.

## జాతీయస్థాయి ఖో ఖో పోటీలకు ఉరవకొండ విద్యార్థి



ఉరవకొండ, డిసెంబర్ 16 (అనంత ప్రభ)

ఉరవకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల( పాతపేట) లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థి ఈడిగా శ్రీకాంత్ గౌడ్ జాతీయస్థాయిలో జరిగే కోకో పోటీలకుఎంపికయ్యారు.గత నెల ఆరవ తేదీ నుంచివిశాఖపట్నం అనకాపల్లి తుమ్మలలోఅండర్ 17 రాష్ట్రస్థాయి కోకో పోటీలలో అనంత జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తూ అత్యంత ప్రతిభ కనబరిచారు.ఈనెల 23 నుంచి 26 వరకు ఉత్తర ప్రదేశ్ అయోధ్యలో జరిగే జాతీయస్థాయిపోటీల్లో, రాష్ట్రస్థాయి కోకో జట్టు తరపున పాల్గొంటారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థిని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి, పిడి మారుతి ప్రసాద్ ఇతర బోధన బోధ-నేతర సిబ్బంది ప్రశంసల జల్లు కురిపించారు.

## కన్నుల పండుగగా, శంకర లింగ బండ ఆలయంలో ప్రత్యేక పూజలు అన్న సంతర్పణ,కార్యక్రమం



మడకశిర, డిసెంబర్ 16 (అనంత ప్రభ)

మడకశిర పట్టణంలోని, శంకర లింగబండ, లోని పురాణత కాలం నాటి. శంకర లింగేశ్వర స్వామికి,సోమవారం,కన్నుల పండుగగా ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తిశ్రద్ధలతో,మహా మంగళ హారతి నైవేద్యం తీర్థప్రసాదాలు, గావించి, తమ మొక్కులను తీర్చుకున్నారు,దేవస్థాన ఆవరణలో,అయ్యప్ప స్వాములకు, యావత్ మంది విచ్చేసిన భక్తాదులకు, అన్న సంతర్పణ నిర్వహించారు,అలాగే మునుముందు నాటికి కూడా ఇలాంటి పూజా కార్యక్రమాలు తీర్థ ప్రసాదాలు, భక్తిశ్రద్ధలతో చేగురతామని,ఈ కార్యక్రమానికి విచ్చేసినటువంటి, యావన్మంది భక్తులకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు




## ఉద్యమాలకు ఊపిరి పోసిన హరూన్ - అందరి చేత శభాష్ మెచ్చుకోలు

## విద్యార్థి సమస్యలపై రాజీలేని పోరాటాలు



ఉరవకొండ, డిసెంబర్ 16 (అనంత ప్రభ)

అటు విద్యార్థి సమస్యలపై రాజీలేని పోరాటం, ఇటు సామాజిక స్పృహతో రక్తదానం చేసి జిల్లా స్థాయి వరకు అంచలంచలుగా ఎదుగుతూ విద్యార్థి సమస్యలపై రాజీ లేని పోరాటాలు చేస్తూ ప్రతీకగా కామ్రేడ్ అరుణ్ రషీద్ నిలుస్తూ పలువురు చేత శభాష్ అనిపించుకుంటున్నారు.

ఉరవకొండ లోని ప్రభుత్వ జూనియర్ బాలుర కళాశాలలో మెకానికల్ అండ్ ఆటోమొబైల్ టెక్నాలజీ కోర్సులో రెండవ సంవత్సరం చదువుతున్న హరూన్ రషీద్ విద్యార్థి సమస్యలపై అనేక ఉద్యమాలు కొనసాగించారు, 2020 సంవత్సరంలో ఆయన (ఏఐఎస్ఎఫ్) ఆల్ ఇండియా స్టూడెంట్ ఫెడరేషన్ లో క్రియాశీలకమైన వ్యక్తి మరియు చురుకైన కార్యకర్తల పనిచేశారు విద్యార్థుల సమస్యలపై తక్షణం స్పందించే మనస్తత్వం హరూన్ రషీద్ ది. ఆ దిశగా ఆయన విద్యార్థి ఉద్యమాలకు శ్రీకారం చుట్టారు.వసతి గృహ సమస్యలు గురుకుల సమస్యలు సాధనలో ఆయన చూపిన చొరవ ఎంతో ప్రశంసనీయం ఏడాది పాటు సమస్యల సాధనలో ఆయన చూపిన చొరవ పరిష్కార చర్యలు జిల్లా నాయకత్వాన్ని మెప్పించదగినవి. ఈ నేపథ్యంలో 2023-2024 ఉరవకొండ లో జరిగిన నియోజవర్గ మహాసభలలో ఉరవకొండ పట్టణ అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. ఈ నేపథ్యంలో ఉరవకొండ పట్టణ వ్యాప్తంగా ఉన్న విద్యార్థి సమస్యలపై అలుపెరుగని పోరాటం చేశారు. 2024 సెప్టెంబర్ మాసం లో ఉరవకొండ నియోజకవర్గం అధ్యక్షుడుగా ఎన్నికయ్యారు. అనంతరం ఆయన ఉద్యమ స్ఫూర్తిని చూసి అనంతపురం జిల్లా నిర్మాణ మహాసభలు కళ్యాణదుర్గంలో జరిగినప్పుడు అందులో అనంతపురం జిల్లా కార్యవర్గ సభ్యుడు గా హరూన్ రషీద్ ను ఎన్నుకున్నారు. విద్యార్థి సమస్యలపై తక్షణం స్పందించే గుణం కలిగిన హరూన్ రషీద్ హాస్టల్ గురుకుల ప్రభుత్వ మరియు కార్పొరేట్ కళాశాలలు స్కూల్స్ ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థుల సమస్యలపై అనేక పోరాటాలు చేసి తగననుగుణంగా ఫలితాలు సాధించిన ఘనత ఆయనది. ప్రభుత్వ కళాశాలలో మధ్యాహ్న భోజనం ఏర్పాటు కోసం తొలిసారిగా ఉద్యమ నిర్వాహకుడు అతను అని చెప్పడంతో ఎలాంటి అతిశయోక్తి లేదు ఇటీవల జరిగిన పోలీసు అమరవీరుల సంస్కరణ సభలో భాగంగా పెద్ద ఎత్తున విద్యార్థుల్లో ప్రేరణ రగులుకొల్పి రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు దీంతో పోలీసులు ప్రశంసల కురిపిస్తూ ప్రశంస పత్రాన్ని సైతం అందజేశారు

## మంత్రి కుమారస్వామికి , జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎంపి శ్రీ అంబికా లక్ష్మీనారాయణ



అనంతపురం, డిసెంబర్ 16 (అనంత ప్రభ)

అనంతపురం పార్లమెంట్ సభ్యులు శ్రీ అంబికా లక్ష్మీనారాయణ న్యూఢిల్లీలో కర్ణాటక రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు, మరియు ప్రస్తుత కేంద్ర యూనియన్ మినిస్టర్ ఆఫ్ హెవీ ఇండస్ట్రీస్ మంత్రివర్యులు కుమారస్వామి ని మర్యాదపూర్వకంగా కలిసి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇండస్ట్రీస్ మరియు ఇతర అంశాల పైన చర్చించి, జిల్లాలో ఇండస్ట్రీస్ అభివృద్ధి చెందడానికి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ ఎంపీ లు కూడా పాల్గొన్నారు.

## రైతులకు ఈపాస్ బుక్కులు అందించండి, సిపిఐ ఎన్. రామకృష్ణ




ఆత్మకూరు, డిసెంబర్ 16 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండలం స్థానిక మండల కేంద్రంలోని గతంలో ఇటీవల కాలంలో రీప్లేస్మెంట్, ఈ పాస్ పుస్తకాలు కావాలని ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న రైతులందరికీ వెంటనే ఈ పాస్ పుస్తకాలు ను అందించాలని సిపిఐ నాయకులు ఎన్ రామకృష్ణ సోమవారం రోజున తహశీల్దార్ లక్ష్మీ నాయక్ కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి నీళు ్పాల రామకృష్ణ ,మండల సహాయ కార్యదర్శి బండారు శివ ,తదితరులు తహసిల్దార్ లక్ష్మీ నాయక్ కు వినతిపత్రం అందజేశా-ారు.రైతులు కు ప్రభుత్వం సబ్సిడీలు వర్తించాలంటే తప్పనిసరిగా ఈ పాస్ పుస్తకాలు ఉండాలని లేకుంటే ప్రభుత్వ సబ్సిడీలు వర్తించవని అందువల్ల రైతులకు ఈ పాస్ తహసిల్దార్ వెంటనే అందించాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ రైతుల దరఖాస్తులను పరిశీలించి ఈపాస్ బుక్కులు అందజేయడానికి సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు,

ఈ కార్యక్రమంలో రైతులు హనుమన్న, గోవిందు, గోపాల్ నాయక్, రమణ నాయక్, నరసింహులు గోవిందు నాయక్, తదితరులు పాల్గొన్నారు

## చందాల కోసం వేధిస్తే రూ 50 వేలు జరిమానా.




ఉరవకొండ, డిసెంబర్ 16 (అనంత ప్రభ)

చందాల కోసం ఎవరైనా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్, ప్రభుత్వ ఉపాధ్యాయ ఉపాధ్యాయిలను వేధిస్తే అట్టివారికి రూ 50 వేల జరిమానా తో పాటు మూడు సంవత్సరాల కఠిన గారాగార శిక్షకు బాధ్యులవుతారంటూ పోలీస్ డివిజన్ అధికారి విడుదల చేసిన ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ప్రభుత్వం యాక్ట్ నెంబర్11 ఆఫ్2008జారీ చేసింది.పాఠశాల ఆస్తులను ధ్వంసం చేసిన యెడల దానికి రెట్టింపు విలువ చేసిన ఎడల దానికి రెట్టింపు విలువ చేసిన వారి నుండి వసూలు చేయబడతాయి. ఒకవేళ జరిమానా కట్టని యెడలరెవెన్యూ రికవరీ చట్టం 1864 ప్రకారం వారి భూమి సంబంధిత స్థిరాస్తుల నుండి సొమ్మును రాబడతారు.పాఠశాల దినచర్యలపై ఎటువంటి అసంతృప్తి కలిగిన చట్టపరంగా ప్రయత్నించాలి గాని ఎలాంటి హింసకు పూనుకో రాదని పోలీసు డివిజనల్ అధికారి విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

## మాల సింహా గర్జన సభను విజయవంతం చేసిన నా జాతి బిడ్డల అందరికీ కృత్ఞతలు సజ్జలదిన్నె ఆనంద్



తాడిపత్రి, డిసెంబర్ 16 (అనంత ప్రభ)

చలో గుంటూరు మాల మహా సింహా గర్జన సభకు లక్షలాదిగా తరలి వస్తున్నారు %ూజ% వర్గీకరణకు వ్యతిరేకంగా కదిలిన ఒక ఉద్యమం , ఈ నినాదాలతో హెూరెత్తుతున్నా గ్రౌండ్ నా జాతి బిడ్డలు విడిపోకుండా కలిసే ఉండాలని సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును రద్దు చేయాలని నినాదాలు మొదలయ్యాయి ఈ మహా సభకు అనంతపురం జిల్లా నుంచి కమిటీ సభ్యులతో మాలమహానాడు అధ్యక్షులు ఆనంద్ సజ్జలదిన్నె పాల్గొనడం జరిగింది జై భీమ్







## ఈ 5 ఆసనాలతో మీ లివర్ సేఫ్..

లివర్ ఫెయిల్ అయితే, మన బాడిలో చాలా పనులు జరగవు. ఫ్యాటి లివర్స్, లివర్ ఫైబ్రోసిస్, హెపటైటిస్, లివర్ ఫెయిల్యూర్, లివర్ క్యాన్సర్ వంటి సమస్యల నుండి కూడా రక్షించడం కూడా చాలా ముఖ్యం. దీనికి మంచి ఫుడ్ తీసుకోవడం, హైడ్రేటెడ్‌గా ఉండం, మంచి నిద్రతో పాటు యోగాసనాలు కూడా హెల్ప్ చేస్తాయి. అవేంటంటే..

బాలాసన..

బాలాసనం.. ఇది చేయడం వల్ల వల్ల లివర్‌కి హెల్ప్ అవుతుంది. ఎలా చేయాలంటే...

ముందుగా మీ వెన్నెముకని స్ట్రెయిట్‌గా పెట్టి మోకాళ్ళపై కూర్చోవాలి. రెండు తొడలు ఛాతీకి తగిలేలా నెమ్మదిగా శర్ణీరన్ని ముందుకు వంచాలి. తల మోకాళ్ళని దాటి నేల తాకే వరకూ ముందుకు వంగండి.
తర్వాత రెండు చేతులను కాళ్ళకు ఇరువైపులా నిటారుగా చేసి నేల వైపు చూడండి.
20 నుంచి 25 సెకన్ల పాటు ఈ పొజిషన్‌లో ఉండండి. తర్వాత సాధారణ స్థితికి రావాలి. కొన్ని సెకన్ల తర్వాత మళ్ళీ ఇలానే చేయండి. ఇలా రోజుకి 5 సార్లు చేయండి.

అనులోమ, విలోమ ప్రాణాయామం..

ప్రాణాయమం కూడా చాలా హెల్ప్ చేస్తుంది. ఇందులో ముఖ్యంగా అనులోమ్, విలోమ ప్రాణాయామం చేయాలి. ఇందులో ముక్కుని ఓ వైపు మూసి శ్వాసన పీల్చి, కాసేపు పట్టుకుని మరో వైపు కూడా ఇలా చేయండి. ఎలా చేయాలంటే..

ముందుగా పద్మాసనంలో కూర్చోండి.
రెండు చేతులను మోకాళ్ళపై ఉంచండి. కుడి బొటన వేలితో కుడి ముక్కు రంధ్రాన్ని గట్టిగా పట్టుకుని ఎడమ ముక్కు రంధ్రం ద్వారా గాలి పీల్చాలి.
5 నుంచి 10 సెకన్ల పాటు ఇలా శ్వాసను పీల్చండి. తర్వాత బొటనవేలుని కుడి నాసికా రంధ్రానికి పైన వదలండి. దాని ద్వారే శ్వాస వదలండి. తర్వాత ఎడమ ముక్కు రంధ్రాన్ని మధ్య వేలితో గట్టిగా మూయాలి.
10 నుంచి 15 సెకన్ల పాటు ఇలానే చేయండి.

ధనురాసనం..

ధనురాసనం.. వంగిన విల్లు లాంటి ఈ పోశ్చర్ లివర్‌కి చాలా మంచిది. మీ కడుపు నేలను తాకేలా నేలపై పడుకోండి. కాళ్ళని కొద్దిగా దూరంగా పెట్టి చేతులు శరీరం వైపులా ఉంచండి.

మీ చేతలతో పాదాలను పట్టుకుని సున్నితంగా పట్టుకోండి. ఇప్పుడు గాఢంగా పీల్చి ఛాతీ, కాళ్ళని పైకి ఎత్తండి.
మీరు ఎంతసేపు వీలైతే అంతవరకు ఇలానే ఉండండి.
తర్వాత మెల్లిగా సాధారణ స్థితికి రండి. ఈ ఆసనంతో ఊపిరితిత్తులు, కాలేయానికి చాలా మంచిది. కాలేయ పనితీరు కూడా పెరుగుతుంది.

అథోముఖ స్వనాశన..

ముందుగా నిలబడాలి.
ఆ తర్వాత మెల్లిగా చేతలని వంచుతూ మీ శరీరాన్ని త్రిభుజాకారంలో ఉండేలా చూసుకోండి. ఇప్పుడు నెమ్మదిగా తలని పైకి ఎత్తండి. మోకాళ్ళని కొద్దిగా వంచి కాళ్ళని బయటికి చాచాలి. శ్వాస తీసుకుంటూ వదలండి.


నవాసన..

ముందుగా చాప మీద నేరుగా పడుకోండి. రెండు చేతులని పక్కకి ఆనించి పెట్టండి. దీర్ఘంగా శ్వాసని పీలుస్తూ వదలండి. ఒకేసారి కాళ్ళు, శరీర భాగాన్ని నడుముపైకి ఎత్తండి.
పెల్విస్ మాత్రమే నేలపై ఉండేలా చూసుకోండి.
తర్వాత నెమ్మదిగా రెండు చేతులని పైకెత్తి మోకాళ్ళ మధ్య నిటారుగా ఉండాలి.
దీనిని చేయడం వల్ల శరీరంలోని కండరాలన్నీ ఫ్లెక్సిబుల్‌గా మారి. కడుపు ప్రాంతంలో ఫోకస్ చేయడం వల్ల లివర్‌కిచాలా మంచిది. ఈ పొజిషన్‌లో 5 నిమిషాలు ఉండాలి.



# వన్ అండ్ ఓన్లీ రష్మిక .. ఒకే నెలలో రెండు 900 కోట్ల సినిమాలతో ఏ హీరోయిన్‌కి లేని రికార్డ్





ప్రస్తుతం భారతీయ చిత్ర పరిశ్రమలో ఉన్న టాప్ మోస్ట్ హీరోస్ లిస్ట్ లో మన సౌత్ హీరోల పేర్లే ఎక్కువ కనిపిస్తాయి. వీరితో పాటుగా ఇండియన్ సినిమా టాప్ అండ్ బిజీ హీరోయిన్స్ లిస్ట్ తీసినా హిందీ హీరోయిన్స్ పేర్లు ఎక్కువ రావచ్చు కానీ ఒక్క హీరోయిన్ డామినేషన్ మాత్రం మామూలు లెవెల్లో లేదని చెప్పాలి. కాగా ఆ హీరోయిన్ నే నేషనల్ క్రష్ రష్మికా మందన్నా..

రష్మిక పరిచయం అవ్వడానికి సౌత్ నుంచే అయ్యినప్పటికీ ఇపుడు పాన్ ఇండియా సినిమాని రూల్ చేస్తుంది. కాగా రష్మిక హీరోయిన్ గా ఇపుడు చేస్తున్న లేటెస్ట్ చిత్రాలు చాలానే ఉన్నాయి కానీ తాను నటించిన లేటెస్ట్ భారీ చిత్రం ఒకటి మాత్రం ఇండియన్ సినిమాని షేక్ చేస్తుంది. ఆ సినిమానే పుష్ప 2 ది రూల్.

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా దర్శకుడు సుకుమార్ కాంబినేషన్ లో వచ్చిన ఈ చిత్రంలో రష్మిక తన పెర్ఫామెన్స్ తో పాటుగా బోల్డ్ హాట్ షోతో కూడా ఓ రేంజ్ లో అలరించింది. కాగా ఈ సినిమాతోనే రష్మికా తన కెరీర్‌లో మొట్టమొదటి 1000 కోట్ల క్లబ్‌లో చేరిన సినిమాలో నటించిన హీరోయిన్‌గా నిలిచారు. అయితే ఆమె ఇపుడు టోటల్ ఇండియన్ సినిమా దగ్గర ఒక ఇంట్రెస్టింగ్ అండ్ సెన్సేషనల్ రికార్డు తాను తన ఖాతాలో వేసుకున్నట్టుగా ఇపుడు తెలుస్తుంది.

ఒక్క ఏడాది వ్యవధిలో అది కూడా ఒకే నెలలో యాదృచ్ఛికంగా ఆమె నటించిన సెన్సేషనల్ పెర్ఫామెన్స్ చిత్రాలు 900 కోట్లకి పైగా గ్రాస్ ని అందుకొని సంచలనం సెట్ చేసాయి. దీనితో ఇండియన్ సినిమా దగ్గర రష్మిక మందన్నాకి ఈ బోగ్ రికార్డు సొంతం అయ్యింది అని చెప్పాలి. మరి ఒక 900 కోట్ల సినిమా లేటెస్ట్ పుష్ప 2 అని అందరికీ తెలుసు. కానీ మరో సినిమా ఏదంటే .. సరిగ్గా ఇదే డిసెంబర్ 2023లో విడుదల అయ్యిన చిత్రం యానిమల్.

బాలీవుడ్ స్టారో హీరో రణబీర్ కపూర్ నటించిన ఈ చిత్రాన్ని తెలుగు డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా తెరకెక్కించారు. ఇలా ఒకే నెలలో రెండు సార్లు 900 కోట్ల బాక్సాఫీస్ కలెక్షన్స్ కొట్టిన వన్ అండ్ ఓన్లీ హీరోయిన్ గా ఇపుడు ఇండియన్ సినిమా దగ్గర నేషనల్ క్రష్ నిలిచింది. అంతేకాదు.. ఈ రెండు సినిమాల్లో కూడా హీరోలు రష్మిక కాళ్ళ దగ్గరే వచ్చారు అని మరో క్రేజీ కో ఇన్సిడెంట్ కూడా కలిసిన సంగతి అందరికీ తెలిసిందే. దాని తర్వాత బాక్సాఫీస్ దగ్గర కూడా ఇలా కలవడం గమనార్హం.

ఇక రష్మిక నుంచి ఇది మాత్రమే కాకుండా రానున్న రోజుల్లో పాన్ ఇండియా లెవెల్లో మరిన్ని చిత్రాలు ఉన్నాయి. వీటిలో ధనుష్ తో కుబేర.. అలాగే హిందీలో సల్మాన్ ఖాన్ మురుగదాస్ కాంబినేషన్‌లో తెరకెక్కుతోన్న సికందర్. అలాగే మరిన్ని ఇతర సినిమాలు చేస్తూ రష్మిక బాలీవుడ్ హీరోయిన్స్ కి సైతం గట్టి పోటీని ఇస్తూ టాప్ రేంజ్ లో దూసుకెళ్తుంది. ప్రస్తుతానికి పుష్ప 2 సక్సెస్‌ని రష్మిక ఎంజాయ్ చేస్తున్నారు.



# బ్లూ కలర్ డ్రెస్‌లో రకుల్ స్టన్నింగ్ లుక్..




సాధారణంగా ఆర్మీ బ్యాక్‌గ్రౌండ్ ఉన్న కుటుంబంలో అంతా ఎంత స్ట్రిక్ట్‌గా ఉంటారో తెలిసిందే. అలాంటి ఫ్యామిలీ నుంచి వచ్చి టాప్ హీరోయిన్‌గా ఎదిగారు రకుల్ ప్రీత్ సింగ్. ఇండస్ట్రీలో అడుగుపెట్టిన అనతికాలంలోనే స్టార్ హీరోయిన్ స్టేటస్ అందుకున్నారు రకుల్. ప్రస్తుతం తెలుగు తెరకు దూరంగా హిందీలోనే తన అదృష్టం పరీక్షించుకుంటున్నారు. తాజాగా ఆమె సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు వైరల్ అవుతున్నాయి.

10 అక్టోబర్ 1990న పంజాబీ సిక్కు కుటుంబంలో న్యూఢిల్లీలో జన్మించారు రకుల్ ప్రీత్ సింగ్. ఆమె తండ్రి కుల్వీందర్ సింగ్ ఆయన ఆర్మీలో ఆఫీసర్.. తల్లి రాజేందర్ కౌర్. ధౌలా కౌన్‌లోని ఆర్మీ పబ్లిక్ స్కూల్‌లో ప్రాథమిక విద్యాభ్యాసం, ఢిల్లీలోని జీసస్ అండ్ మేరి కాలేజీలో మ్యాథమేటిక్స్‌లో డిగ్రీ పూర్తి చేశారు రకుల్. క్రమశిక్షణ, సమయపాలన, కష్టపడే తత్వాన్ని తన పేరెంట్స్ నుంచే నేర్చుకున్నానని రకుల్ ఎన్నో వేదికలపై తెలిపారు ఈ ముద్దుగుమ్మ. వారే తనకు ఇన్స్పిరేషన్ అని.. జీవితంలో అనుకున్నది సాధించడానికి తనను వెన్నుతట్టి ప్రోత్సహించారని తన తల్లిదండ్రుల గురించి గొప్పగా చెబుతుంటారు.

అందరూ నటనపై ఆసక్తితోనో, ప్యాషన్‌తోనో సినీ పరిశ్రమలో అడుగుపెడుతుంటారు. అయితే రకుల్ మాత్రం కేవలం పాకెట్ మనీ కోసం ఇండస్ట్రీలో అడుగుపెట్టారట. తొలుత కన్నడంలో గిల్లి సినిమాతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చిన రకుల్.. తర్వాత మోడలింగ్‌లో దుమ్మురేపారు. సందీప్ కిషన్ హీరోగా నటించిన వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ మూవీతో తెలుగువారిని పలకరించారు . ఈ సినిమాలో ఆమెకు నేమ్ అండ్ ఫేమ్ వచ్చింది . వచ్చిన ప్రతి అవకాశాన్ని అందుకుంటూ టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా వెలుగొందారు. చిన్నా, పెద్దా అందరికీ రకుల్ ప్రీత్ సింగే హీరోయిన్‌గా కావాలి అన్నంతగా బలమైన ముద్రవేశారు.

టాలీవుడ్, కోలీవుడ్, బాలీవుడ్‌లలోనూ ఛాన్స్‌లు పట్టేసింది రకుల్. తన సంపాదనను తెలివిగా పలు వ్యాపారాల్లో పెట్టుబడులు పెట్టి రెండు చేతులా సంపాదిస్తున్నారు. బాలీవుడ్ నటుడు, నిర్మాత అయిన జాకీ భగ్నానితో కొన్నాళ్లు డేటింగ్ చేసిన రకుల్ ప్రీత్ సింగ్ ఆయనను పెళ్లాడారు. ప్రస్తుతం హిందీలో దే దే ప్యార్ దే 2లో నటిస్తున్నారు. అన్షుల్ శర్మ దీనికి దర్శకుడు కాగా వచ్చే ఏడాది మార్చిలో ఈ సినిమాను రిలీజ్ చేయనున్నారు.

# ధనుష్‌తో కాంట్రవర్సీపై నయనతార ఓపెన్ క్లారిటీ .. ఇంత జరిగినా తగ్గట్లేదుగా





రీసెంట్‌గా సౌత్ ఇండస్ట్రీలో ఓ రేంజ్‌లో హైలైట్ అయిన పలు అంశాల్లో భారీ సినిమాల విడుదలలు మాత్రమే కాకుండా వాటితో పాటుగా పలు క్రేజీ కాంట్రవర్సీలు కూడా స్పెషల్ అటెన్షన్ ని తెచ్చుకున్నాయి . వీటిలో కొన్ని రోజులు అయినా మాంచి ఎంటర్టైన్మెంట్‌ని ఇచ్చిన కాంట్రవర్సీ మాత్రం తమిళ స్టార్ హీరో అండ్ హీరోయిన్లు ధనుష్ , నయనతారల కాంట్రవర్సీ అని చెప్పాలి.

భారీ మొత్తంలో డబ్బులకి తన పెళ్లి డాక్యుమెంటరీ హక్కులను పాపులర్ ఓటిటి సంస్థ నెట్ ఫ్లిక్స్‌కి అమ్ముకున్న సంగతి తెలిసిందే. ఈ డాక్యుమెంటరీలో ధనుష్ నిర్మాణం వహించిన నానుమ్ రౌడీ దాన్ సినిమా తాలూకా విజువల్స్ ఒక మూడు సెకండ్స్ పాటు కనిపించడంతో ధనుష్ లీగల్ గా తన సినిమా కాపీ రైట్ ఇష్యూ రైజ్ చేసి నయన్ కి షాకిచ్చాడు.

అయితే ధనుష్ సైలెంట్ గానే నోటీసులు పంపితే దానిని నయనతార ఓపెన్ గా పెద్ద ప్రెస్ నోట్ రిలీజ్ చేసి బహిర్గతం చేసింది. ఇక అక్కడ నుంచి ఇద్దరి నడుమ మంచి మసాలా స్టార్ట్ అయ్యింది. మొదట నయన్‌కి చాలా మంది సపోర్ట్ చేసినప్పటికీ నెమ్మదిగా ధనుష్‌కి పాజిటివిటీ పెరగడం మొదలైంది. ఇలా ఇద్దరి నడుమ రగడ పెరుగుతూ వెళుతుంది.

మరి ధనుష్ తనకి 10 కోట్లు కట్టాలని నయన్‌ని ఇరికిస్తే నయన్ ఏమో ఇన్ డైరెక్ట్ గా పలు వార్నింగ్స్ కూడా ఇచ్చేది. ఇలా ఈ హైడ్రామా ఇపుడు ఒక రియాలిటీకి వస్తుంది. లేటెస్ట్‌గా నయనతార ఈ కాంట్రవర్సీపై డైరెక్ట్‌గానే ఓపెన్ అయ్యింది. తాను ఏం చెప్తుందంటే.. తాము డాక్యుమెంటరీ సమయంలోనే ఆ సినిమా విజువల్స్ కోసం ధనుష్ ని అప్రోచ్ కావడానికి ట్రై చేసాం అని నయన్ తెలిపారు. తన దగ్గర నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ తీసుకుందాం అనే అనుకున్నాము కానీ అతను అందుబాటులో లేడు అని చెప్పింది.

అలాగే తాము ఆ సినిమా నుంచి కేవలం నాలుగు లైన్స్ మాత్రమే తీసుకుందాం అనుకున్నాము కానీ అది కూడా కుదరలేదు. అయినా తమ డాక్యుమెంటరీలో చూపించిన విజువల్స్ కూడా అప్పుడు యూనిట్ సభ్యులు సెల్‌ఫోన్ కెమెరాతో చిత్రీకరించినవి మాత్రమేనని నయనతార తెలిపారు. ఇవి కేవలం షూట్ మధ్యలో విజువల్స్ అని.. వాటికి కూడా అభ్యంతరం చెప్పడం తనకు నచ్చలేదు అన్నట్టు వ్యాఖ్యానించింది

ధనుష్ తమకి మంచి ఫ్రెండ్ అయినప్పటికీ ఇలా జరిగిపోయింది అని నయనతార తెలిపారు. అయినా తాను భయపడటం లేదని.. నేను ఏదన్నా తప్పు చేస్తే భయపడాలి తప్ప.. నేను తప్పు చెయ్యలేదు కాబట్టి భయపడను అని ఈ వివాదంపై కీలక కామెంట్స్ చేసింది. దీనితో వీరి కాంట్రవర్సీలో ఫైనల్ గా ధనుష్ పై కామెంట్స్ చేయడం కోలీవుడ్‌లో చర్చనీయాంశమైంది. ఇది పక్కన పెడితే ధనుష్ , నయనతారలు పలు చిత్రాలు చేస్తూ బిజీగా ఉన్నారు.

# వికటకవి వెబ్ సిరీస్ రివ్యూ అండ్ రేటింగ్

శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం జరుగుతున్న ప్రాంతంలోని అమరగిరి ప్రాంతంలోని దేవతల గుట్ట ఆటవీ ప్రాంతంలో మిస్టరీగా ప్రజలు జ్ఞాపకశక్తి కోల్పోయి గతం కోల్పోతుంటారు. ఈ మిస్టరీని ఛేదించడానికి ఉస్మానియా యూనివర్సిటీకి చెందిన విద్యార్థి రామకృష్ణ (నరేష్ అగస్త్య) డిటెక్టివ్ అవతారం ఎత్తి అమరగిరి చేరుకొంటాడు.

అమరగిరి గ్రామస్థులు ఎందుకు గతాన్ని మరిచిపోతుంటారు? దేవతల గుట్టలో అగ్ని వర్షం కురువడానికి దేవత శాపమే కారణమా? ఇంతకు రామకృష్ణ ఎవరు? అమరగిరికి రామకృష్ణ ఎందుకు వెళ్లాడు? రామకృష్ణను ఆ గ్రామ పెద్ద రాజ నర్సింహ రావు (సిజ్జు), ఎమ్మెల్యే రఘుపతి (రఘు కుంచె) ఎందుకు అడ్డుకున్నారు? మహాదేవ్ (తారక్ పొన్నప్ప)కు రామకృష్ణ ఉన్న రిలేషన్ ఏమిటి? లక్ష్మీ (మేఘా ఆకాశ్)తో ప్రేమ బంధం ఎలా సాగింది? సౌత్ పాకిస్థాన్ ఏర్పాటు లక్ష్యంగా అజయ్ ఖాన్ చేసిన దుష్ట ప్రయత్నాలను రామకృష్ణ ఎలా తిప్పికొట్టాడు? అనే ప్రశ్నలకు సమాధానమే వికటకవి వెబ్ సిరీస్ కథ.

వికటకవి కథ విషయానికి వస్తే.. శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం బ్యాక్ డ్రాప్‌తో స్టోరీ 70వ దశకంలో ప్రారంభమవుతుంది. అటవీ ప్రాంతంలో ఓ ప్రదేశానికి వెళ్లిన వారంతా గతాన్ని మరిచిపోవడమనే పాయింట్‌తో ప్రేక్షకుడిని కథలోకి దర్శకుడు ప్రదీప్ మద్దాలి తీసుకెళ్లిన తీరు బాగుంది. చిన్న చిన్న ట్విస్టులతో ప్రతీ ఎపిసోడ్‌లో ఇంట్రెస్ట్ క్రియేట్ చేసిన విధానం బాగుంది. ఫ్లాష్ బ్యాక్‌ను డీల్ చేసిన విధానం, పాత్రలను కథలోకి జొప్పించిన విధానం ఆయన ప్రతిభకు అద్దం పట్టింది. ఎమోషన్స్‌తోపాటు యాక్షన్ పార్టుగా తీర్చిదిద్దిన తీరు మెప్పించేలా ఉంది.

నటీనటుల విషయానికి వస్తే.. రామకృష్ణగా నరేష్ అగస్త్య బెస్ట్ పెర్ఫార్మెన్స్ ఇచ్చాడనే కంటే.. వెబ్ సిరీస్‌ను మొత్తం తన భుజాల మీద మోశాడనే చెప్పాలి. రామకృష్ణగా మాత్రమే కనిపిస్తూ.. మెచ్యూరిటీతో కూడిన నటనను ప్రదర్శించాడు. తన కెరీర్‌లో ఈ వెబ్ సిరీస్ ద్వారా బెస్ట్ ఇచ్చాడనే ఫిలింగ్ కల్పించాడు. రాజాగా సిజ్జు హుందాతనంతో కనిపించాడు. ఎమ్మెల్యే రఘుపతిగా మరోసారి రఘు కుంచె చెలరేగిపోయాడు. పవర్‌ఫుల్ విలనిజంతో నటుడుగా తన రేంజ్ ఏంటో చెప్పకనే చెప్పాడు. మహదేవగా తారక్ పొన్నప్ప, లక్ష్మీగా మేఘా ఆకాశ్, మిగితా పాత్రల్లో కనిపించిన వారాంత ఉత్తమ నటనను ప్రదర్శించారు.

మిస్టరీ, సస్పెన్స్ థ్రిల్లర్ జోనర్‌కు ఏం రేంజ్ మ్యూజిక్ కావాలో ఆ స్థాయిలో అజయ్ అరసదా సంగీతాన్ని అందించాడు. సోషబ్ సిద్ధిఖీ సినిమాటోగ్రఫి సిరీస్‌ను రిచ్‌గా మార్చింది. స్టోరీ ఎలిమెంట్స్‌కు తగినట్టుగా కలర్ టోన్ ఉపయోగించిన తీరుతొ సన్నివేశాలు మరింత రిచ్‌గా కనిపించాయి. ఎడిటింగ్ విభాగం పనితీరు బాగుంది. సీజీ వర్క్‌పై మరింత దృష్టిపెట్టాల్సి ఉండాల్సిందనిపిస్తుంది. రజనీ తాళ్లూరి నిర్మాతగా అనుసరించిన ప్రొడక్షన్ వ్యాల్యూస్ హై స్టాండర్డ్స్‌లో ఉన్నాయి.

దేశభక్తి, రూరల్ డ్రామా, మిస్టరీ, సస్పెన్స్, యాక్షన్ తదితర అంశాలను కలబోసి రూపొందించిన థ్రిల్లర్ మూవీ వికటకవి. ఈ మధ్యకాలంలో వచ్చిన వెబ్ సిరీస్‌లో ది బెస్ట్ అనే ఫీలింగ్ కల్పిస్తుంది. యాక్టర్ల పెర్ఫార్మెన్స్, టెక్నిషియన్స్ పనితీరు ఈ సినిమాను అత్యంత బలంగా మార్చాయి. తెలంగాణ డైలాగ్స్ పర్‌ఫెక్ట్ సింక్‌లో పేలాయి. కథాపరంగా, మేఘా ఆకాశ్ క్యారెక్టర్ పరంగా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉండేదనిపిస్తుంది. ఓవరాల్‌గా నిరాశపరచకుండా.. మంచి అనుభూతిని కలిగిస్తుంది. జీ5 ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతుంది. మీకు తీరిక ఉన్న సమయంలో చూస్తూ చక్కగా ఎంజాయ్ చేయవచ్చు. డోంట్ మిస్ ఇట్.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com